విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 23, మార్చి 2024

ముందస్తు అడ్మిషన్ల ప్రచారాన్ని అడ్డుకోవాలి

తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు

తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనంతపురం పట్టణానికి చెందిన దా గ్లోబల్ స్కూల్ కాలేజ్ యాజమాన్యం ఉరవకొండ పట్టణంలో ముందస్తు అడ్మిషన్ల కోసం విస్తృతంగా ప్రచారం చేస్తుందని ఈ స్కూలు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఉరవకొండ తాహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష కేంద్రాలు వద్ద, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ధనార్జననే ధ్యేయంగా విద్య హక్కు చట్టాలను తుంగలోకి తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమ ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన దొరుకుతుందని , ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎండాకాలం సెలవులు అనంతరం నిర్వహించాల్సిన అడ్మిషన్లు ఇప్పుడే ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ, యుఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మ, ఐసా జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షుడు భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

వర్గ పోరుతో ఆదరణ శూన్యం

...దిక్కుతోచని స్థితిలో స్థానిక నాయకులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో తెదేపా అభ్యర్థి సురేంద్రబాబు సతీమణిరమాదేవి, కోడలు ఇషిత బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీకి పట్టుగా ఉన్న గ్రామంలోనే కార్యకర్తలు కరువయ్యారు. తెలుగుదేశం పార్టీకి ఆయువుపట్టుగా ఉన్న ముదిగల్లు గ్రామంలో అభ్యర్థి రాకకు పసుపు సైన్యం ఊహించనంత రాకపోవడంతో అభ్యర్థి డీలా పడ్డాడు. నాలుగేళ్ల నుంచి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హను మంతరావు చౌదరి వర్గం, మాజీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెండుగా చీలిపోయి కార్యకర్తలకు దూరంగా ఉండటంతో ఎటు వెళ్ళాలో తెలియక అయోమయంలో పడిన కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖం చాటేశారు. నేటికీ ఉమామహేశ్వరరావు తెదేపా రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటారని మరికొందరు ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడం నాయకులను కలవర పెట్టింది. ఈ గ్రామంలో గతం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవులు, వాల్మీకులు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్న నాయకులు కలుపుకోకపోవడంతో పార్టీకి దూరమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్థానిక నాయకులు కలుపుకోపోతారో లేదో వేచి చూడాలి.

బీఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల..

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : జేఎన్టీయూఏ అనంతపురం విశ్వవిద్యాలయం పరిధిలో ఫిబ్రవరి లో నిర్వహించిన బి ఫార్మసీ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ, మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ, మూడవ సం. రెండో సెమిస్టర్ (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. పరీక్షా ఫలితాలను జేఎన్టీయూ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

సహజ సిద్ధ రంగులను తయారుచేసిన ఎస్ఆర్ఐటి విద్యార్థులు

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం: ప్రకృతి అందించే వనరులతో సహజ సిద్ధ హెూలిని చేపట్టవచ్చును ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ విద్యా ర్థులు నిరూపించారు. శుక్రవారం కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు పసుపు, బీట్రూట్, క్యారెట్, బచ్చల కూర, సహజ పువ్వులతో రంగులు తయారుచేసి ప్రదర్శిం చారు. హానికరమైన రసాయనాలను విని యోగం వల్ల పర్యావరణం కాలుష్యాన్ని నిర్మూల నకు వినూత్నంగా తయారు చేశామని విద్యా ర్థులు తెలిపారు. సహజ రంగులను వినియోగిం చడం వల్ల కంటికి, చర్మానికి ఎటువంటి ప్రమా దం లేకుండా నిలువరించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బాలకృష్ణ, టీపీఓ ఎం. రంజిత్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వినతి, అధ్యాపకుడు వహీద్ పాల్గొన్నారు.

25 నుంచి బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ మా అన్నయ్య

విశాలాంధ్ర-అనంతపురం: అనూహ్యమైన కథతో రానున్న' మా అన్నయ్య' మార్చి 25న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30గంటలకు, జీ తెలుగులో ప్రసారంకానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా అన్నయ్య సీరియల్ కథగంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారని, రాధమ్మ కూతురులో అరవింద్ పాత్రను పోషించడం ద్వారా విజయవంతంగా తన స్టార్ పవర్ ని స్థాపించుకున్నారనన్నారు. ఈ షో గ్రాండ్ లాంచ్ మరియు దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్- అనురాధగూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక విలక్షణమైన కథను తీసుకు రావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది, అంతేకాకుండా, తెలుగు బుల్లి తెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్న మా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనన్నారు.

ప్రధానపాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జీ తెలుగులో నేను నటిస్తున్న రెండోసీరియల్ ఇది మా అన్నయ్య కథ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థమైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్‌లో నటించడం చాలా ఆనందంగా ఉందనీ, భావోద్వేగాలతోకూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు.

మా అన్నయ్య ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే సీరియల్స్ కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందని తెలిపారు.

పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఎన్నికల సన్నద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జెడ్పీ సీఈవో వైఖోమ్ నిదియా దేవి హాజరయ్యారు. జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పకడ్బందీగా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్‌ను అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై క్షేత్రస్థాయిలో నిత్యం మానిటర్ చేస్తున్నామని, ఎక్కడా ఎంసీసీ ఉల్లంఘన జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే విచా రణ చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీసీలో రిటర్నింగ్ అధికారులు కరుణకుమారి, వెన్నెల శీను, నోడల్ అధికారులు భాస్కర్, ఉమామహేశ్వరమ్మ, ఎంసిఎంసి మెంబర్ సెక్రెటరీ పి.గురుస్వామిశెట్టి, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుదాం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి.. ప్రకృతి సంరక్షణ, కాలుష్య ముప్పును నిలువరిద్దామని పివికేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పివికేకే కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలోని స్టూడెంట్ యాక్టివిటీ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, అధ్యాపకులకు నీటి సంరక్ష ణపై అవగాహన కల్పించారు. నీటి కొరతపై గణాంకాలను ఉటంకిస్తూ సమాచార ప్రదర్శనను చేశారు. ఏఓ. డా కె.మనోహర్ రెడ్డి, అధ్యాపకులను పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల తాండ గ్రామంలో శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో లింగవివక్ష నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ రాకెట్ల ఆరోగ్య కేంద్ర పరిధిలో ఈ ఏడాది కాన్పులలో మగపిల్లల సంఖ్య ఎక్కువ అడ పిల్లల సంఖ్య తక్కువగా నమోదైందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సామాజిక అసమతుల్య పరిస్థితులు ఏర్పడి అనేక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. స్కానింగ్ చేయించి ఆడబిడ్డ అయితే భ్రూణహత్యాలకు పాల్పడుతున్నారని ఇది చట్టరీత్యా నేరమని, ఇందుకు రూ.లక్ష వరకు జరిమానా పదేళ్ళ జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఆడా మగ సమానమని పిల్లల మధ్య వ్యత్యాసాలు చూపరాదన్నారు. భేటీ పడావో-భేటీ బచావో కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని, ఆడపిల్లల సంరక్షణ కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగ రంగయ్య, నాగ సురేఖ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్ ఏఎన్ఎం పద్మావతి హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

రిలయన్స్ మార్ట్‌లో దోపిడీ కుట్ర భగ్నం

మూడు వేట కొడవళ్లు, ఆటో, ఇనుప రాడ్ స్వాధీనం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కేసు వివరాలు వెల్లడిస్తున్నఎస్పీ అన్బురాజన్..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: రిలయన్స్ మార్ట్ లో దోపిడీ చేసేందుకు పన్నిన పన్నాగాన్ని పోలీసులు భగ్నం చేశారు. మూడు వేట కొడవళ్ళు, ఆటో ఇనపరాడు స్వాధీనం చేసుకున్నటు ఎస్పీ కేకే అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరులతో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. అరెస్టయిన గుజ్జల రుశ్యంగులు గతంలో గుజరి, సిల్వర్ సామాన్ల వ్యాపారం చేసేవాడు. వ్యాపారంలో సుమారు రూ.7 లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చేందుకు తనకు దూరపు బంధువు అయిన స్థానిక రిలియన్స్ మార్ట్‌లో పనిచేసే రాగిరి శ్రీనివాసులు, కళ్యాణదుర్గం చెందిన చంటిలను సంప్రదించాడు. వీరితో కలసి మార్ట్‌లో దోపిడి చేయాలని పథకం రచించాడు. రిలయన్స్ మాల్ నుండి రోజు సుమారు రూ.25 -30 లక్షలు కలెక్షన్ డబ్బులు మేనేజర్ బ్యాంకుకు తీసికెళ్తుంటాడని... మేనేజర్‌ను అడ్డగించి డబ్బులు దోపిడీ చేయవచ్చని భావిం చారు. ఇందుకు రెక్కీ కూడా చేశారు. దీంతో పాటు మరో రాబరీకి వ్యూహరచన చేశారు. స్థానిక హౌసింగు బోర్డులోని వర్తకుల ఇంట్లో దోపిడీ చేయాలని పథకం పన్నారు. ఆ ఇంట్లో వృద్ధురాలు, కూతురు, బాలుడు ఉంటారని.. సులువుగా దోపిడీ చేయచ్చని భావించారు. దోపిడీ చేసే క్రమంలో అడ్డువస్తే చంపేయాలని కూడా అనుకున్నారు.

జిల్లా స్పెషల్ బ్రాంచి నుండీ సమాచారం అందుకున్న ఎస్పీ కె.కె.ఎన్. అన్బు రాజన్ ఈ రెండు కుట్రలను భగ్నం చేయాలని ఆదేశించారు. దీంతో డీఎస్పీ జి.వీరరాఘవ రెడ్డి పర్యవేక్షణలో అనంతపురం 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వి రెడ్డప్ప మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా వేశారు. ఈ క్రమంలో శుక్రవారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సర్కిల్ వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుండి మూడు వేటకొడవళ్లు, ఐరన్ రాడ్, ఆటో స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే డయల్-100, 9440796800కు సమాచారం చేరవేస్తే తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు సమాచారిచ్చిన వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

జాతీయస్థాయిలో క్రీడాకారులు ప్రతిభ కనబరచాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: సెపక్తక్రా క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని సెపక్తక్రా క్రీడా సంఘం చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, ప్రెసిడెంట్ షాహిన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా జూనియర్ బాల బాలికలకు సబ్ జూనియర్ బాలబాలికులకు శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత నెల నెల్లూరులో నిర్వహించిన ఏపీ సెపక్ తక్రా జూనియర్, సబ్ జూనియర్ బాల బాలికల రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ సెపక్తక్రా రాష్ట్ర జట్లకు ఎంపిక చేశామని, ఆ జట్లకు కోచింగ్ క్యాంప్ ఉరవకొండలో నిర్వహించడం హర్ష నీయం అన్నారు. 50 మంది బాలబాలికులు ఈ కోచింగ్ క్యాంపులో పాల్గొన్నారని తెలిపారు. క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి అంతర్జాతీయ క్రీడాకారులైన కర్నూలు జిల్లా క్రీడాకారుల అశోక్ శివ, ప్రకాశం జిల్లా అంతర్జాతీయ క్రీడాకారులు మధు సెపక్తక్రా కోచ్ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెలిపారు. 25 వరకు శిక్షణ తీసుకొని క్రీడాకారులు ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని దావనగేరిలో జరిగే జాతీయస్థాయి సెపక్తక్రా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులకు వసతి సౌకర్యాలను తొగుట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెపక్తక్రా రాష్ట్ర జనరల్ సెక్రెటరీశ్రీనివాసులు,పీఈటీలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల తనిఖీ..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ రావిరాల మహేష్‌కుమార్ శుక్రవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట హిందూపూర్ బాలుర, హిందూ పూర్ బాలికల అంబేద్కర్ గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా రెండు గురు కులాల డైనింగ్, కిచెన్‌ని, సరుకుల నాణ్యతను, వండిన ఆహార నాణ్యత పరిశీలించారు. హాస్టల్‌లోని గదులు, బాత్ రూమ్‌లు పరిశీలించారు. 9,7,5వ తరగతి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి సైన్స్, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలను అడిగి సమాధా నాలు రాబట్టారు. క్యాంపస్‌లో కలియతిరిగి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీటిని, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్స్, డీసీడీఓ మురళీకృష్ణతో విద్యాసంబంధ కార్యకలాపాలపై చర్చించారు. గురుకుల విద్యార్థులు పదో తరగతి పరీక్షను సందర్శించారు. ఉమ్మడి జిల్లా గురుకుల డీసీఓ ఏ.మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ మధుసూధన్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

సెబ్ డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద ఆంధ్ర సరిహద్దులో శుక్రవారం సెబ్ డిప్యూటి కమిషనర్ పర్యావేక్షించారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు వాహనాలను జాగ్రత్తగా తనిఖీలు చేపట్టాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి: శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలను మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ శుక్రవారం ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు జే సి నారాయణరెడ్డి, కోన లక్ష్మీ నారాయణ రెడ్డి, రెండవ బహుమతి రూ.15 వేలు ఎస్‌కె మహమ్మద్ బాషా, మూడవ బహుమతి రూ.10 వేలు కడ్డీల నాగేంద్ర నాల్గవ బహుమతి రూ.5 వేలు ఎంపీటీసీ కోటి చిన్న వెంకటరాముడు ప్రధానము చేయనున్నట్లు తెలిపారు. ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు గుంత తిరుపతి,పొంతల కిట్టయ్య, తెల్లాకుల ప్రతాప్ వెంకట నాయుడు, రమేశ్వర రెడ్డి, క్రీడాకా రులు,తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో చీకటి పర్వం..

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: అభివృద్ధి పరంగా, సిద్ధాంత పరంగా ఎదుర్కొనలేని మోదీ బీజేపీ ప్రభుత్వం ఉద్యమ పార్టీగా ఉద్భవించిన అమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం దారుణమైన చర్య అని, దేశ రాజకీయ చరిత్రలోనే పెద్ద చీకటి పర్వంగా అమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బి. వెంకటరమణ బాబు అభివర్ణించారు. దేశానికి దిశా నిర్దేశం చేస్తూ, నాణ్యమైన విద్య వైద్యం అందిస్తూ, సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరిగేలా, సామాన్య ప్రజలు కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు కావడాన్ని సాధికారం చేస్తున్న ఏకైక పార్టీ అమ్ ఆద్మీ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి బుద్ధిచెప్పి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అన్నారు.

కళ్ళు గప్పి.. ఏమార్చి.. రూ.2.50 లక్షలు చోరీ...

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద ఉన్న రూ.2.50లక్షలు చోరీకి గురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఐదుకల్లు గ్రామానికి చెందిన రామకృష్ణ వాల్మీకి సర్కిల్ బ్రాంచ్ అనంత గ్రామీణ బ్యాంక్ లో బిజినెస్ కరస్పాండెంట్ గా పని చేస్తున్నారు. సదరు బ్యాంక్‌లో డబ్బులు అవసరం పడి (మెయిన్ బ్రాంచ్ అనంత గ్రామీణ బ్యాంక్) సమీపంలో మరో బ్యాంక్ లో రూ.2.50 లక్షలు నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనంలోని వెనుక క్యారీ బ్యాగ్ లో క్యాష్ ఉంచిన బ్యాగ్ తీసుకొని వెళ్ళాడు. మార్గం మధ్యలో గాంధీ సర్కిల్ వద్ద ట్రాఫిక్‌లో గుర్తు తెలియని వ్యక్తులు క్యాష్ బ్యాగ్‌లో ఉన్న సొమ్ము రూ.2.50 లక్షలను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు రామకృష్ణ తెలియజేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు స్పందించి పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల కోసం గాలిస్తుండగా జ్ఞానభారతి పాఠశాల సమీపంలో ఖాళీ బ్యాగ్ మాత్రమే దొరికింది. అందులో సొమ్ము కనబడలేదు. దీంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, గ్రామాల వారీగా సమాచారం సేకరిస్తున్నారు. పట్టణంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలనీ పోలీసులు ప్రజ లకు విజ్ఞప్తి చేశారు.

పదో తరగతి పరీక్షకు 88 శాతం హాజరు

విశాలాంధ్ర-పామిడి : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శుక్రవారం గణితం సబ్జెక్టు పరీక్ష జరిగింది. పామిడి పట్టణ లో 4 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 88 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 990 మంది గానూ 870 హాజరయ్యారు. 120 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. టి సి గవర్నమెంట్ హై స్కూల్ అభ్యర్థులు 260 మందికి గానూ 207 మంది హాజరయ్యారు. 53 మంది గైర్హాజరయ్యారు, శ్రీ సరస్వతి విద్యా మందిరం అభ్యర్థులు 230 మందికి గానూ 223 మంది హాజరయ్యారు. 7 మంది గైర్హాజరయ్యారు, ఎస్ ఎఫ్ ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అభ్యర్థులు 270 మందికి గానూ 219 మంది హాజరయ్యారు. 51 మంది గైర్హాజరయ్యారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ అభ్యర్థులు 230 మందికి గానూ 221 మంది హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు అయినట్టు ఎంఈఓ జయ నాయక్, సత్యనారాయణ ప్రకటన ద్వారా తెలిపారు.

ఎలక్ట్రిక్ వాహనాలతో కాలుష్య రహిత పర్యావరణం

విశాలాంధ్ర-రాప్తాడు: ఆధునిక సాంకేతిక పెరుగుతున్న కొద్దీ సమాజంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం సర్వసాధారణమైందని వేణు మోటార్స్ సీఈఓ దేవిరెడ్డి వేణుగోపాల్ అన్నారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ అనే అంశంపై 5 రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఆయన మాట్లా డుతూ విద్యుత్ వాహనాలను వినియోగించడం వల్ల కర్బన ఉద్గారాలు అస్సలు ఉండవని... వీటిని వినియోగించడం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. తద్వారా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడిన వారమవుతామన్నారు. సంప్రదాయ ఇంధన వాహనాలు (ఐసీఈ)తో పోల్చితే ఎలక్ట్రిక్ వాహనాల్లో ఆపరేటింగ్ కాస్ట్ చాలా తక్కువన్నారు. ఈవీల చార్జింగ్ అనేది పెట్రోల్, డీజిల్ కన్నా చాలా తక్కువ ధరకే లభ్యమవుతుందన్నారు. మెయింటెనెన్స్ కూడా తక్కువ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, ఛైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, ఎండీ వెన్నపూస రమాకాంతరెడ్డి, కళాశాల సీ.ఈ.ఓ ఆనంద్ కుమాం పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణను అనుసరిద్దాం

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: మానవ అనారోగ్య రుగ్మతులకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణను.. విధానాలను అనుసరిద్దామని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య సిశశిధర్ పేర్కొ న్నారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాప్తాడు మండలం రామనెపల్లి గ్రామంలో అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ వారి సహకారంతో సమగ్ర వైద్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ గి. మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యులు వివిధ పరీక్షలు చేపట్టి. ఆరోగ్య పరీక్షలు,రక్తపోటు పర్యవేక్షణ,రక్తంలో చక్కర స్తాయి పరీక్ష, 2డి, 3డి ఈసిహెచ్ఓ, ఈసీజీ, రక్త వర్గీకరణ పరీక్షలు వైద్యులు నిర్వహించారు. మందులు, విటమిన్ల మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారి జి.మమత మాట్లాడుతూ.. పరు శుభ్రత,పారిశుధ్యం,సాధారణ వ్యాధులు నివారణ తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా.బాలకిశోర్ గుండె వైద్యులు, డా.నీరజ, రామప్రసాద్ పాల్గొన్నారు.

మ్యాథమెటిక్స్ పరీక్ష రాసేశాం..

విశాలాంధ్ర-జేఎన్టీయూఅర్బన్: అనంతపురం జిల్లాలో 10వ తరగతి నాల్గవ పేపర్ మ్యాథమెటిక్స్ పరీక్ష శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి 12:30 వరకు నిర్వహించగా ఈ పరీక్షకు 34019 మంది హాజరు కాగా..3274 మంది గైరహాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఏ.సి గోవింద నాయక్ తెలిపారు. ఓపెన్ ఇంటర్మీడియట్ 1259 మంది హాజరు కాగా.. 96 మంది గైరహాజరు. ఓపెన్ ఎస్ఎస్సి 799 మంది హాజరు కాగా..83 మంది గైరహాజరు అయ్యారని పేర్కొన్నారు. మ్యాథమెటిక్స్ పరీక్ష సులువుగా రావడంతో పరీక్ష బాగా రాశామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. భానుడు ప్రతాపానికి తట్టుకోలేక పరీక్ష కేంద్రంలోని గేటు బయట నిలుచుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు జిల్లా విద్యాశాఖ అధికారులు మధ్యాహ్నం పరీక్ష కేంద్రం ఆవరణలోని చెట్ల వద్ద ఉండేందుకు అనుమతి ఇచ్చారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 23, మార్చి 2024

రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

- కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాలలో ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ అరుణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు చెల్లింపు వార్తలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని మీడియా ఉల్లంఘనలను కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటనల ప్రచారం చేయుటకు మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు ఇతర వ్యక్తులు వారి ప్రకటనలు ప్రచారం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రెండు రోజులు లోగా జిల్లా స్థాయి కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తా పత్రికలలో పోలింగ్ రోజు పోలింగ్ ముందు రోజు తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ నుంచి అనుమతి పొంది ప్రకటన ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అన్ని రకాల టీవీ ఛానళ్ల నెట్వర్క్‌లు ఎస్ ఎం ఎస్ లు, వాయిస్ మెసేజ్ లు వస్తాయని అలాగే సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, తదితర ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఈ కమిటీ పరిధిలోకి వస్తాయని తెలిపారు. సినిమా హాల్‌లోను, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో ఎలక్ట్రానిక్, పత్రికలోను ప్రచారం అయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా ముందస్తు అనుమతులు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రచారాలు ప్రకటనలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘనలుగా పరిగణించి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగంపై దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అంజుమాని సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్లు శాంక్షన్ కేశవ లతోపాటు శానిటరీ కార్యదర్శులు ప్లాస్టిక్ వినియోగంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 170 కేజీల ప్లాస్టిక్ను సీజ్ చేసి 26 వేల రూపాయలను జరిమానా విధించడం జరిగిందని శానిటరీ ఇన్స్పెక్టర్లు తెలిపారు. అనంతరం శంషాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు హెూల్సేల్ రిటైల్ షాపులలో ప్లాస్టిక్ అమ్మరాదని, అలా అమ్మితే జరిమానా తో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. కావున ప్రజలు కూడా ప్లాస్టిక్ నియంత్రణపై సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో మహిళా పోలీసుల పాత్ర కీలకం

డి.ఎస్.పి శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించాలని డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్‌లో గల మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ధర్మవరం సబ్ డివిజన్లోని సచివాలయ మహిళా పోలీసులకు వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, దిశా డి.ఎస్.పి శ్రీనివాసులు, దిశా డిఎస్పి విక్రమ్ పాల్గొన్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసులతో పాటు దిశా డీఎస్పీలు, ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి మహిళా పోలీస్ నిజాయితీగా నిబద్ధతగా పనిచేసినప్పుడే ఎన్నికలు విజయవంతం అవుతాయని తెలిపారు. మహిళా పోలీసులు తమకు సంబంధించిన వార్డులు, గ్రామాలలో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరిగిన, ఏవైనా చిన్నపాటి గొడవలకు ఆస్కారం ఉన్న, వెంటనే అధికారులకు చేరవేయాలని తెలిపారు. చిన్నపాటి సమస్యలే ఎన్నికల్లో రాజకీయ గొడవలకు దారితీస్తాయి అన్న విషయాన్ని తప్పక గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. ఏ పార్టీ వారైనా ప్రలోభాలకు గురిచేసిన వారిపై సమాచారం అందించాలని తెలిపారు.

ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ జనసేన పార్టీకే ఇవ్వాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మారంకు ఎమ్మెల్యే టికెట్ను జనసేన పార్టీకే ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో వైసీపీని గద్దె దించాలంటే తప్పనిసరిగా జనసేనకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ధర్మారంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొంటూ పోరాటాలను చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే జనసేన పార్టీ తరఫున సేవ్ ధర్మవరం అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.. ఆ సమస్యలను పరిష్కరించాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధర్మవరం టికెట్టును టీడీపీ, బీజేపీకి కేటాయిస్తే ఒకరినొకరు ఓడించుకుంటారని పైగా వైసీపీ వ్యతిరేక ఓటు చీల్తాయని తెలిపారు. మరి ఇట్లాంటి సమయంలో వైసీపీ గెలవడం మంచిదా? అని వారు ప్రశ్నించారు. కావున ధర్మవరం టికెట్టు జనసేన పార్టీకి ఇస్తే టిడిపి బిజెపి రెండు పార్టీలతో వైశాల్యాలు లేవు అని, తనకు సహకరిస్తారని వారు తెలిపారు. తాను టిడిపికి, బిజెపి లకు వ్యతిరేకము కాదని వారు స్పష్టం చేశారు. కావున చంద్రబాబు నాయుడు పురందేశ్వరి పవన్ కళ్యాణ్ ను మరోసారి ఆలోచించి విచారణ చేపట్టి ధర్మవరం టికెట్టును జనసేన పార్టీకే ఇవ్వాలని, పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

పోషణ పక్వాడాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని కొనుటూరు సెక్టార్ లెవెల్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పోతుకుంట ఆర్‌డిటి స్కూల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ లక్ష్మి గర్భవతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య విషయంపై పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఈనెల 23 వరకు కొనసాగుతాయని తెలిపారు. గర్భవతులు, బాలింతలు, పిల్లతల్లులు, మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అనుకూలమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లోవైద్య చికిత్సలు పొందాలన్నారు. నాటు వైద్యం జోలికి పోరాదని, ఆర్ఎంపీ డాక్టర్లతో వైద్య చికిత్సలు పొందరాదని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఏఎన్ఎం శ్యామలమ్మ, గౌతమి, ఆంజనేయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు భోజనపు ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులకు, వారి సహాయకులకు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్యుల చేత, సిస్టర్ల చేతులు మీదుగా శుక్రవారం భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను అందజేశారు. సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, వారందరికీ ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు బుర్రాపోతులయ్య కుమారుడు రామకృష్ణ వారు దాతగా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ సత్య సాయి సేవ సమితి వారు ఆసుపత్రిలోని రోగులకు చేస్తున్న సేవలు మరుపురానివని, సుధీర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఈ భోజనపు ప్యాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని, రోగులకు ఇది వరం లాగా మారడం ఎంతో అదృష్టమని తెలిపారు. అనంతరం డాక్టర్ నజీర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తరఫున సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన షర్మిల(21) గత 19 నెలలుగా రెండు కిడ్నీలు పాడైపోవడంతో దయాలసిస్పై జీవన పోరాటం సాగిస్తోంది. ప్రభుత్వ పెన్షన్ కూడా నెలవారి వైద్యానికి సరిపోవటం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వీరి పరిస్థితిని స్థానికులు తారక్ చేత ట్రస్ట్ వారికి సమాచారాన్ని అందించారు. తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకులు రామాంజి హుటాహుటిన దాత ఎర్రజోడు లోకేష్ దృష్టికి తీసుకు పోగా, దాత తనవంతుగా షర్మిలా కుటుంబానికి రూ.3 వేల విలువగల నిత్యావసర సరుకులతో పాటు రూ.5 వేల నగదును అందజేశారు. దీంతో తారక్ చేయుట ట్రస్ట్ తరఫున వారి ఇంటికెళ్లి అందజేశారు. బాధిత కుటుంబీ కులు దాత లోకేష్‌కు, తారక్ చైత ట్రస్ట్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకి, సహకారదర్శి రమేష్, కోశాధికారి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తుకారాం వేణు పాల్గొన్నారు.

నీటిని సంరక్షిస్తూ, భూమిని కాపాడండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిఒక్కరూ నీటిని సంరక్షిస్తూ భూమిని కాపాడాలని కాకతీయ విద్యా నికేతన్ రెస్పాండెంట్ సెట్టిపీ నిర్మల జయ చంద్రారెడ్డి, డైరెక్టర్ పద్మాలు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో అంతర్జాతీయ జల దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీరు లేనిదే జీవితం లేదని ఇప్పటికే దేశంలో ప్రముఖ నగరాల్లో నీరు దొరకక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భవిష్యత్ తరాలకు కూడా నీటిని అందించాల్సిన బాధ్యత అందరి పై ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎండాకాలం కావున పట్టణంలో ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరిహద్దులపై ప్రత్యేక నిఘా ఉంచండి..

డీఎస్పీ శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తప్పనిసరిగా సరిహద్దులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ధర్మవరం డీఎస్పి శ్రీనివాసులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు విజయవంతం కావడంలో ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని గట్టి ఆదేశాలు ఆయా పోలీస్ స్టేషన్లో సీఐలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికలవేళ పట్టణము, గ్రామీణ, నేషనల్ హైవే రోడ్డులలో ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించాలని తెలిపారు. 24 గంటల పాటు తనిఖీలు తప్పనిసరి ఉండాలని తెలిపారు. డబ్బు, మద్యం, అక్రమ తరలింపులకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్పీ ఆదేశాలను తప్పక పాటించాలని తెలిపారు. డివిజన్వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ఉండాలని తెలిపారు. డివిజన్ పరిధిలో చెక్పోస్టుల వద్ద ప్రత్యేకనిఘా ఉంచి నగదు మద్యం సరిహద్దుల నుంచి జిల్లాకు చేరకుండా ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే డివిజన్ పరిధికి కేంద్ర బలగాలు చేరుకున్నాయని, రసీదులు లేని నగదును పోలీసులుగా స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. డబ్బు నిల్వలు ఎన్నికల కోడలపై దృష్టి సారించాలని తెలిపారు. అంతేకాకుండా డివిజన్ వ్యాప్తంగా కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఓటర్లకు భరోసా కల్పిస్తూ కల్పించడం జరుగుతోందని, నేరా చరిత్రలను బైండోవర్ చేయాలని, లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాటన్ సెర్చ్, ఆపరేషన్లు, పీకటింగులు తప్పక నిర్వహించాలని తెలిపారు. 50వేల రూపాయలు మించితే ఆధారాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లేకపోతే ఆ నగదును సీజ్ చేసి ఐటి అధికారులకు అప్పగించాలని తెలిపారు. నగదు తో పాటు బంగారము వెండి వంటి ఆభరణాలు కొనుగోలు చేసిన తాకట్టు పెట్టిన విడిపించిన సంబంధిత రసీదులు తప్పక ప్రయాణి కులు, వాహనదారులు వద్ద ఉండాలని తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదు బంగారాన్ని తరలిస్తూ పట్టుబడితే ఐటి, జిఎస్టి, ఈడి అధికారులకు సమాచారం అందించి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కందికుంట వెంకటప్రసాద్ నిర్దోషి

...హైకోర్టు తీర్పు

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిర్దోషిగా హైకోర్టు తీర్పు ఇచ్చిం దని కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆయనపై సీసీ నెంబర్ 2/2003, సీసీ నెంబర్ 33/2007లో ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జ్ ఫర్ సిబిఐ హైదరాబాద్ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పులపై తెలంగాణ హైకోర్టులో సిఆర్ఎల్‌పి 454/2016 సిఆర్ఎల్‌పి 1382/2017 ద్వారా అప్పీల్ చేసానని తెలంగాణ హైకోర్టు 12/10/2018లో సిబిఐ కోర్ట్ విధించిన శిక్షను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఆ ఉత్తర్వులు నేటికీ కొనసాగుతుండగా సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తనపై నమోదైన కేసులను విచారించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరగా తన అభ్యర్థన మేరకు కేసు విచారణ అనంతరం తెలంగాణ హైకోర్టు జస్టిస్ కే లక్ష్మణ్ రెండు అప్పీల్ పరిశీలన చేసి తీర్పును నిర్దోషిగా ప్రకటించడం జరిగిందని ప్రజా సంక్షేమం కోసం మరింత చురుకైన పాత్ర పోషిస్తానని తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 2024-25 సంవత్సరానికి గాను నూతన భారత అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన మదన్మోహన రెడ్డికి శుక్రవారం న్యాయవాదుల సహాయకుల సంఘం అధ్యక్షుడు బిలాల్ భాష ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులను ఘనంగా సన్మానించారు, అనంతరం మదనమోహన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాద సహాయకుల సంక్షేమం కోసం ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండి బాధ్యతగా నిస్వార్థంగా సేవలందిస్తానని తెలిపారు.

అభివృద్ధి నిరోధకులకు అవకాశం ఇవ్వొద్దు

విశాలాంధ్ర-కదిరి: సార్వత్రిక. ఎన్నికల్లో అభి వృద్ధి నిరోధకులకు అవకాశం ఇవ్వరాదని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అన్నారు. శుక్ర వారం మండలంంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ మల్లయ్యగారిపల్లి, మల్లయ్యగారిపల్లి తాండ, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగేళ్లలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రెండవసారి గెలిపించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో కేవలం ఎన్నికలకు ముందు డ్వాక్రా మహిళలకు చెక్కులు ఇచ్చి మోసం చేసిన చరిత్ర బాబుదని ఆసరా పేరుతో అకౌంట్లో డబ్బులు వేసిన ఘనత జగనన్నది అందరూ గుర్తు ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ రాధాకృష్ణ నాయక్, ఎంపీపీ అమర్నాథ్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధు సూదన్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి..

- పెనుగొండ టీడీపీ అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం దర్గా వీధి, ఇసుక వంక కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు చేసుకుందామని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ప్రజలను అభ్యర్థించారు. టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రజలు మురికి కాలువలు, త్రాగునీటి సమస్య ఆమె దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ యాదవ్, త్రివేంద్ర, సూర్యనారాయణ, ప్రసాద్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నీటిబొట్టును ఒడిసిపట్టాలి

బెస్ట్ యూనివర్సిటీలో ప్రపంచ నీటి దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: భావితరాల భవిష్యత్తు కోసంవర్షపు నీటిని వృధా చేయకుండా పొలాలకు బోరు బావులకు మళ్లించాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మలవాండ్లపల్లి వద్ద ఉన్న భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ "బెస్ట్" స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, అప్లైడ్ టెక్నాలజీ (ఎస్ఈఏటి) మార్చి 22, 2024న అంతర్జాతీయ ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్‌పి రాజన్న, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో పరీక్షల కంట్రోలర్. డాక్టర్ ఎం.రాంగోపాల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్, డాక్టర్ ఎఆర్ చిదానంద్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డాక్టర్ డి.నాగార్జున రెడ్డి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ, డాక్టర్ ఎ.వి.ఎస్. శర్మ హాజరయ్యారు. దైనందిన జీవితంలో నీరు ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. రాంగోపాల్ మోపూరి ప్రపంచ నీటి సరఫరాను ప్రభావితం చేస్తున్న సవాళ్ల క్లిష్టమైన వనరును రక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ చిదానంద్, డాక్టర్ లక్ష్మీ నరసప్ప, డాక్టర్ ఆర్.శివ గోపాల్, డాక్టర్ అక్షత, ఇతర సిబ్బంది ఉన్నారు.

బుచ్చయ్య గారి పల్లిలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది వైసీపీ సీనియర్ నాయకులు ఆవుదాల భాస్కర్ రెడ్డి తన అనుచర గణంతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆయనతో పాటు వైపీపీ సీనియర్ నాయకులు ఆవుటాల రామ్ సుబ్బారెడ్డి, విష్ణు, శివారెడ్డి కుళ్లాయప్ప, నాగేంద్ర, ఓబులేసుతో పాటు మరికొన్ని కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు . శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతున్నామని, పార్టీ అభ్యర్థి సింధూరరెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

వైపీపీలో ముస్లిం కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని ఉస్తినపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం వైసీపీలో చేరారు. వారికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ ఆయన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఎస్ మక్బూల్ మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం చూడకుండా సీఎం జగనన్న అందించిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుల పార్టీలో చేరారు అన్నారు. పార్టీలో చేరిన వారిలో హుస్సేన్ పీరా, ఖాదర్ బాషా, నజీర్, రమేష్ బాబు, హుస్సేన్ బాషా, షాజహాన్, ముస్తఫా, మహమ్మద్ రఫీ, లతీఫ్ బాషా ఉన్నారు.

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీగా బాలాజీ నాయక్ నియామకం

విశాలాంధ్ర-గుడిబండ: అమరాపురం మండలం బసవనపల్లి పంచాయతీ ఆరోవనహళ్లి గ్రామానికి చెందిన తనను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించిందని బాలాజీ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన అమరాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ కోసం గత 25 ఏళ్లుగా కష్టపడి పని చేయడమే గాక పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని తెలిపారు. 2024 ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరికెర సుధాకర్ గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను అందరినీ ఏకతాటిపైకి తెస్తానని తెలిపారు. కార్యక్రమంలో బసవనపల్లి పంచాయతీ మాజీ ఎంపీటీసీ రంగారెడ్డి, నరసింహప్ప, హేమరాజు, దేవరాజు పాల్గొన్నారు.

పకడ్బందీగా టెన్త్ పరీక్షలు..

తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి

విశాలాంధ్ర-గోరంట్ల: టెన్త్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం గణితం పరీక్ష నిర్వహించారు. మండలంలో 1,304 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా రెండోరోజు 1,233 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాయగా 71 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప తెలిపారు. మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాలను డీఈఓ మీనాక్షి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని, ఎవరైనా మాస్ కాపీయింగ్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతంగా పది పరీక్షలు జరిగేందుక సహకరించాలని కోరారు, పరీక్ష కేంద్రాల వద్ద నీటి సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం కల్పించారు.

అంబేద్కర్ కవితా పురస్కారం కోసం కవితల పోటీలు -2024

- అంబేద్కరిజం, దళిత బహుజన తత్వంపై కవితల పోటీలు...

విశాలాంధ్ర-పెనుకొండ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల సందర్భంగా డిఎచ్‌పి ఎస్ శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కరిజం, దళిత బహుజన తత్వంపై కవితల పోటీలు-2024 నిర్వహిస్తున్నారు. గెలుపొందిన మొదటి కవితకు -5000/- రెండవ కవితకు రూ.3000 మూడవ కవితకు రూ.2 వేల నగదు చెల్లించి "అంబేద్కర్ కవితా పురస్కారంతో ఘనంగా సత్కరిస్తారు. పోటీలకు ఎలాంటి రుసుము/చందా పంపాల్సిన అవసరం లేదు... 25 పంక్తులకు మించకుండా రాసిన కవితలనే స్వీకరించ బడుతాయి. ఇది వరకు ఎక్కడా ప్రచురణ పొందినవి కాకుండా ఉండాలి.. హామీ పత్రం జతపరచాలి ఎన్నికైన 133 మంది కవులను ప్రశంసా పత్రం జ్ఞాపికతో సత్కరిస్తారు ఆ కవితలను జాబిలి మాసపత్రికలో ప్రచురిస్తామని, ప్రధాన కార్యదర్శి డా.శివన్న-9440805955 వ్యాట్సప్‌కు పంపాలని శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు తెలియజేశారు. జాబిలి చాంద్‌బాషా, యం.ఆలర్ హనుమంతు, అధ్యక్షుడు, శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం. అధ్యక్షులు, దళిత హక్కుల పరిరక్షణ సమితి తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ జల దినోత్సవం ...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయినగర్‌లో గల సూర్య ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ జల దినోత్సవం ఉపాధ్యాయులు విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగిందని హెడ్మాస్టర్ నరేంద్రబాబు తెలిపారు. నరేంద్రబాబు మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేనిదే జీవం లేదు, బావి తరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును కాపాడాల్సిన బాధ్యత అందరిదీ అని వారు తెలిపారు. పూర్వీకులు నీటిని నదులలో చూశారు... మరి నాన్నలు బావులలో, మనం కొళాయిలలో, మన పిల్లలు బాటిల్స్ లలో చూడడం జరుగుతుందని తెలిపారు. రాబోయే తరం నీటిని ఎలా చూస్తారో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరూ నీటిని కాపాడించిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, శీన, ప్రభావతి, జ్యోతి, హేమ, సుమియా, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీరు, ఉపాధి పనులపై దృష్టి పెట్టండి...

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో కరువు మండలాలలో తాగునీరు ఉపాధి హామీ పనుల కల్పనపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లు అన్నింటినీ నీటితో పూర్తిగా నింపి కుళాయిలు ద్వారా రోజుకు ఒకసారైనా జరిగే విధంగా చూడాలన్నారు. బోర్లు ఇతర మంచినీటి పథకాలకు మరమ్మతులు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని వేసవిలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ సమాధాన మిస్తూ నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి టాంకర్ల ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు. వచ్చే జూన్ నెలాఖరు వరకు ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నా మని అందుకు రూ.8 కోట్లు కేటాయించాలని కోరారు. జిల్లాలో 21 కరువు మండలాలుగా గుర్తించామని, సిపిడబ్ల్యు ఎస్ స్కీములు 7 ఉన్నాయని పిడబ్ల్యుఎస్ పథకాలు 2332 అలాగే ఎంపీడబ్ల్యుఎస్ 138 ఉన్నాయని యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 23, మార్చి 2024

ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించండి

- ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ ఇతర అధికారులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సత్యసాయి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ కొండయ్య, ఆర్డీవోలు, ఎన్నికల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతపరచాలని ఎన్నికల విధులను పాల్గొనే ఉద్యోగుల కోరిక మేరకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నామని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరును ఆయన అధికారులతో సమీక్షించారు. జిల్లా పరిధిలోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్ట పరచాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్పోస్ట్ వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వేలన్స్ టీమ్ ను ఉంచాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యవసర సేవల శాఖ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలలో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలు అయినా ముందుగా అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉందన్నారు. నేరుగా గాని ఎన్కోర్ పోర్టల్ ద్వారా గాని అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారం -7 లను సక్రమంగా పరిశీలించి ఈనెల 26 లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషం లో హడావిడిగా ఓటర్ల నమోదు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి తూట్లు..

ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న మెప్మా సిబ్బంది

విశాలాంధ్ర-తాడిపత్రి: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, పేదరిక నిర్మూలనకు దాదాపు 20 సంవత్సరాల క్రిందట అప్పటి ప్రభుత్వాలు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశారు. దాదాపు పదిమంది మహిళలతో ఒక సంఘం ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి మహిళలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అంతేకాకుండా పావలా వడ్డీకి రుణాలు ఇప్పించడం ఇలా ఎన్నో రకాలుగా మహిళలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు కృషి చేస్తూ ఉంటే, తాడిపత్రి మున్సిపల్ మెప్మా సిబ్బంది మాత్రం దీనికి విరుద్ధంగా పైసలిస్తేనే రుణాల మంజూరు చేస్తామని మహిళా సంఘాలను భయభ్రాంతాలకు గురి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఒక మహిళా సంఘానికి, కొన్ని సంఘాలకు బాధ్యత వహించే ఆర్పీ, సిఓలు మహిళా సంఘాలతో రుణాలు మంజూరు చేసినప్పుడంత సంఘానికి 15వేలు రూపాయలు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే వైసీపీ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందజేస్తున్న జగనన్న ఆసరా, తోడు తదితర పథకాల ద్వారా అందిస్తున్న పథకాల పేరుతో ఒక్కొక్క మహిళతో ఆర్పి, సిఓలు దాదాపు వెయ్యి రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు పలువురు మహిళలు కాలనీలలో గుసగుసలాడుకుంటున్నారు. ఈ విధంగా ఆర్పి, సిఓలు ముడుపులు అడుగుతూ ఉంటే మహిళలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు మెప్మా సిబ్బంది తూట్లు పొడుస్తున్నట్లేనని పలువురు మహిళలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై మెప్మా టిపిఓ (సియంయం) తులసిని వివరణ కోరగా మహిళా సంఘాలతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనకు తెలియదని విచారించి ఆర్పి, సీఓలపైన చర్యలు తీసుకుంటానని చెప్పారు.

టీడీపీ ప్రభుత్వం వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-రాప్తాడు(రామగిరి): టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబం పూర్ టు రిచ్ గా ఉండాలని, బీసీలకు 50 ఏళ్లకే రూ.4000 పెన్షన్, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల రూ.1500, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు , ప్రతి రైతుకు పెట్టుబడి కింద రూ.20,000 వేలు, నిరుద్యోగ భృతి కింద యువతకు రూ.3000, చంద్రన్న బీమా రూ.10 లక్షలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు తదితర పథకాలు ఉన్నాయన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబును మరోమారు సీఎంగా చేద్దామన్నారు. ఈకార్యాక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, వేణుగోపాల్, నంద గోపాల్, భరత్, వారాదప్ప, రమేష్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి పర్యటించారు. సందర్భంగా మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి వేములపాడు, కొట్టాలపల్లి, కొత్త పెండేకల్ , తిమ్మాపురం గ్రామాల్లో ముఖ్య నాయకుల ఇళ్లకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని బలపరచాలని కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నరసింహ చౌదరి, రామాంజి, గంగరాజు, రాజా, రఘు రాముడు, లక్ష్మణ్, ఉప్పలపాడు రామకృష్ణ, నీలకంఠ రెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నరేంద్ర....

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుగొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మను జీనం వాండ్లపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నరేంద్ర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి బాగా పని చేసి నా విజయానికి తోడ్పడాలని ఆమె సూచించినట్లు తెలిపారు. అలాగే పార్టీలో కష్టపడిన వారికి నీలాంటి వ్యక్తులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పులేరు పంచాయతీ నుండి రాజకీయాల్లో ఎదగాలనుకుంటున్నానన్నారు. పూలేరు పంచాయతీలో నరేంద్రకు మంచి పేరు ఉందని, జీనవాండ్ల పల్లిలో సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అన్ని వర్గాలకు అందించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ఆశయ సాధన కోసం పెనుకొండ సవితమ్మ అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేసి,పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ, కరోనా సమయంలో కూడా నిత్యవసర సరుకులు, కూరగాయలతో పాటు అన్ని రకాల కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, ఆమె ను నియోజకవర్గ ప్రజలు గెలిపించుకుంటే ఎంతో సహాయ సహకారాలు అందుతాయని ఆమె నాయకత్వంలో పని చేయడానికి ముందుకు రావడం జరిగిందన్నారు, ఇలాంటి సేవాగుణం ఉన్న సవితమ్మను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకుంటే అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే సేవా గుణం ఉన్న వ్యక్తులకి మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రధానంగా చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు.

జోరుగా సాగుతున్న సవితమ్మ ప్రచారం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో శుక్రవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి సవితమ్మ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఆమె ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టోలో గల సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం వల్ల ప్రతిఒక్కరు నష్టపోయారని ఎవరో వారి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు కోట్లాది రూపాయల సంపాదించారని అంతేగాని పేద ప్రజల జీవన స్థితిగతులు ఈ ప్రభుత్వంలో దిగజారిపోయాయని తెలిపారు. టీడీపీతోనే అందరికీ భవిష్యత్తు అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, బేల్దారి చంద్ర, డివి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వెంకటేష్, భాను కీర్తి, తుంగోడు అశ్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం 23వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ పట్టణంలోని మూడవ వార్డు జోగప్ప బావి వీధిలో చేపడుతున్నట్లు ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయులు తమన్న తెలిపారు. కరపత్రాలను శుక్రవారం ఉరవకొండలో ఆయన ఆవిష్కరించారు.

టీడీపీలో చేరిన 40 కుటుంబాలు

విశాలాంధ్ర-పెనుకొండ : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం సోమందేపల్లి మండల కేంద్రముకు చెందిన 40 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసం సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు నాయుడు మంచి పథకాలను ప్రవేశపెడుతున్నాడు యువతకు మహిళలకు మంచి అవకాశాలు ఉన్నాయి కావున తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ప్రతి పౌరుడు మేల్కొనాల్సిన అవసరం ఉన్నదని ఆమె వారికి తెలిపారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

విశాలాంధ్ర-రాప్తాడు : రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీ శేషంపల్లి గ్రామంలో టీడీపీకి చెందిన ఉప్పర ఆంజినేయులు, కంశల శివ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిద్దరికీ శుక్రవారం ఎంఎల్ఏ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సంక్షేమ పథకాల ప్రధాత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపునిస్తామని తెలిపారు.

అభివృద్ధి సంక్షేమం వైసీపీతోనే ..

విశాలాంధ్ర-పుట్టపర్తి : అభివృద్ధి సంక్షేమం కావాలంటే తిరిగి వైసిపిని గద్దెను ఎక్కించాలని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని సత్యమ్మ గుడి ప్రాంతం నుంచి పెద్ద బజారు లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈ ఐదేళ్ల కాలంలో చేపట్టిన అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి గురించి కరపత్రాల ద్వారా వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చామని ఈసారి ఎన్నికలలో తప్పకుండా ఆదరించి వైసీపీని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో 193 చెరువులు నింపే కార్యక్రమం ప్రారంభం అయిందన్నారు. యువతకు ఉపాధి కల్పన, నియోజకవర్గంలో 25వేల ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

సమిష్టిగా పనిచేద్దాం చంద్రబాబుని ముఖ్యమంత్రి చేద్దాం

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం టౌన్: తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా సమిష్టిగా పనిచేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేద్దామని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమాదేవి, ఇషిత లు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సెక్స్ పథకాలను వివరించారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ఓటర్లు గుర్తించుకోవాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్, షేక్ శర్మసపల్లి, గోళ్ల రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధి టీడీపీతోనే ..

విశాలాంధ్ర-ఆత్మకూరు: సంక్షేమ పథకాల లబ్ది టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని మండల ఇంచార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, జయరాం కాలనీ, కుర్లపల్లి గ్రామాల్లో బాబూ షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును సీఎం చేద్దామన్నారు. గ్రామంలోని వైసిపికి చెందిన కార్యకర్తలు టీడీపీలో చేరారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, వడ్డే నాగేంద్ర, శశాంక్ చౌదరి, సాఫ్ట్వేర్ సుబ్బర హరికుమార్, బండి పరుశురాం, మాజీ జెడ్పిటిసి కుళ్లాయప్ప, మాజీ ఎంపీపీ మారెక్క, మాజీ కన్వీనర్లు మనోరంజని వేణుగోపాల్, కృష్ణమోహన్, వెంకటనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు అంకె ఆనందు, కందుల ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో నారాయణ సేవ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు, వైద్య పరీక్షల కొరకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు, వారి సహాయకులకు, మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి, నారాయణ సేవలో భాగంగా 120 మందికి అన్నదానం, వాటర్ పాకెట్లను, పెనుకొండ సన్రైజ్ సంస్థ వారు అందజేశారు. శుక్రవారం చిరంజీవి జ్యోత్స్న పుట్టిన రోజు సందర్భంగా వీరి తండ్రి శ్రీధర్ అన్నదానానికి సహకరించినట్లు సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

ఎన్నికల నియమావళి పాటించాల్సిందే

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటించాల్సిందేనని రాప్తాడు ఎన్నికల నమోదు అధికారి వసంతబాబు తెలిపారు. శుక్రవారం ఆయన రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు ఏప్రిల్ 25వ తేదీ వరకూ అవకాశం ఉందని... అదే నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఉపసం హరణ ఏప్రిల్ 29వ తేదీ వరకూ గడువు ఉందన్నారు. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4వ తేదీ ఫలితాలు వెల్లడికానున్నాయన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని.. ఉద్యోగులెవరూ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనరాదన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని పాతహడిగిలి గ్రామ శివారుల్లో శుక్ర వారం పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.11,050నగదు, 52పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని పాతహడగిలి గ్రామానికి చెందిన 11మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ గంగన్న, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, నగేష్, పరమేశ్వరప్ప సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ ఎక్సైజ్ సీఐపై ఫిర్యాదు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎక్సైజ్ సీఐ వ్యవహార శైలిపై బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, ఉరవకొండ వైసీపీ ఎన్నికల ఇన్‌చార్జి కె.వి.రమణ ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కేతన్ గార్గ్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. రమణ విలేకరులతో మాట్లా డుతూ ఉరవకొండ పట్టణంలో లత్తవరం రోడ్డులో గల ప్రభుత్వ వైన్ షాప్ లో సంబంధిత ఎక్సైజ్ సీఐ సిబ్బంది వినియోగదారుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, వారే మద్యం అమ్ముతారు, వంద మీటర్లు దాటకనే, వారి సిబ్బందితో అరెస్టు చేయిస్తారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే కూర్చోబెట్టి అవమానిస్తారు. వారు అమ్మిన మందును వారే స్వాధీనం చేసుకుంటారని, అక్రమ కేసులు పెడుతున్నారని ఇది చట్ట విరుద్ధమైన చర్య అన్నారు. కార్యక్రమంలో వీరేష్, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వరి సాగులో యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడును సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి ఏడిఏ శైలజ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గోనెహాళ్, శ్రీధర ఘట్ట గ్రామాల్లో రైతులు రబీలో సాగుచేసిన వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారులు పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు ప్రొపోనోపాస్ ద్రావణం 400 మిల్లీలీటర్లు చొప్పున నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు.

వైసీపీని ఓడించి పరిటాల సునీతను గెలిపిద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీని ఓడించి మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపిద్దామని మండల ఇంచార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండలంలోని పాలబావి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ శ్రేణులు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వైసిపి పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన, చెర్లోపల్లి సర్పంచ్ లక్ష్మిదేవి, మరూరు గోపాల్, ఎర్రగుంట నారాయణ స్వామి, ఇంద్ర, గంగలకుంట రమణ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-రాప్తాడు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించామని రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి వసంతబాబు అన్నారు. ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర అంశాలపై శుక్రవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో సెక్టార్ ఆఫీసర్స్, రూటు ఆఫీసర్స్, ఎస్ఎస్టీ టీమ్స్, ఎఫ్ఎస్టీ టీమ్స్, వీఎస్టీ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సింహ వాహనంపె ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఖాద్రీశుడు సింహ. వాహ నంపై దర్శనమిచ్చారు. శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో ముక్కోటి దేవతలు శ్రీవారికి సేవలు చేయడానికి రోజుకొక వాహనం గా మారి ఉత్సవాలను జయప్రదం చేస్తారని ఆనవాయితీ కలదు.ఇందులో భాగంగా శుక్రవారం శ్రీవారు సింహ వాహనంపై తిరుమడా వీధుల్లో విహారిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు.మనుషుల్లో జంతు స్వాభావిక ప్రవృత్తిని అదుపు చేసుకోవాలని చెప్పడానికి శ్రీ వారు సింహ వాహనం భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో శ్రీవారుని ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏ వి. నరసింహచార్యులు పార్థసారదిచార్యలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాత్రి తిరుమాడ వీ ధుల్లో విహరించిగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ కాయకర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఊపు కమిషనర్ వెండిదండి శ్రీ నివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గన్నె వారి పల్లి కాలనీలో శుక్రవారం ఉమ్మడి గురుప్రసాద్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు, తెలుగుదేశం నాయకులు ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి శివాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు. నియోజకవర్గ పరిధిలోని పెద్దపప్పూరు మండలం అశ్వర్థ నారాయణ స్వామి దగ్గర పెన్నా నది ఒడ్డున గార్లదిన్నె గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం, కాశిరెడ్డి నాయన గుడి నిర్మాణమునకు, అన్నదానమునకు తన వంతు సాయంగా రూ.5వేల విరాళం ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ మెంబర్లు బాల పెద్దిరెడ్డి, తిప్పిరెడ్డి కొండారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి, కమలాకర్ రెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: హీరేహాల్ మండలంలోని గొడిసెల పల్లి గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లు బళ్లారిలో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను మాజీ ఏపీఐఐసీ ఛైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, మరియు జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, గోడిసిలపల్లి మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డి, గొడిసిలపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు బండి వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ రామక్రిష్ణరెడ్డి, ఉప సర్పంచ్ బోయ నారాయణ, వైసీపీ కుటుంబం సభ్యులు రాజుల రామాంజినేయులు, బండి పక్కిర్ రెడ్డి, రాళ్ళ గిడ్డప్ప పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శుక్రవారం ఎంపీటీసీ సభ్యుడు గొద్దు మర్రి రామ్మోహన్ తండ్రీ గొద్దుమర్రి చిన్న రంగయ్య 8వ వర్ధంతి సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు అగాపే వృద్ధా అనాథ ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు.

మద్యం పట్టివేత.. కేసు నమోదు

విశాలాంధ్ర-తాడిమర్రి: మండల పరిధిలోని దాడి తోట దగ్గర తాడిమర్రి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. లారీని ఆపి తనిఖీ చేయగా, 1,52,000 విలువచేసే అక్రమ మద్యాన్ని ఎస్సై నాగస్వామి ఆధ్వర్యంలో పట్టుకోవడం జరిగింది. అనంతరం ఎస్సై మద్యంతో పాటు లారీని కూడా సీ చేసి తాడిమర్రి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మద్యం తరలిస్తున్న వారిలో కే.సాహిత్, దూదేకుల కుల్లాయి స్వామి, మాలపాటి రవితేజ, సుందూ సురేష్, హరికృష్ణ, కూటం దేవానంద్, ఏటూరి రజినికుమార్, కమ్మ నరేష్ వీరిని అరెస్టు చేశామని తెలిపారు డిఎస్పి శ్రీనివాసులు.. సిఐ కృష్ణంరాజు, ఎస్ఐ నాగస్వామిని, సిబ్బందిని అభినందించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ, ఎప్పటికప్పుడు పోలీసులు ప్రజలలో మమేకం చేస్తూ, కావాల్సిన సమాచారాన్ని రాబట్టుకుంటూ, నేర నియంత్రణకు అక్రమ రవాణాకు అడ్డుగట్ట వేయాలని తెలిపారు.

టీడీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు..

ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదదేవి



విశాలాంధ్ర-కదిరి: ప్రజా సమస్యలను తెల్సుకొని వాటికి అనుగుణంగా ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదదేవి తెలిపారు.శుక్రవారం 28వ వార్డు క్లాక్ టవర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పాలకరిస్తూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆ కుంటిత దీక్షతో పనిచేసే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చెయ్యడానికి కృషి చెయ్యాలని కోరారు. ఓ ఎన్నికలలో ప్రజలందరూ టిడిపికి పట్టం కట్టడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను,డైమండ్ ఇర్ఫాన్ అల్ఫా ముస్తఫా, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.